## క్లుప్తంగా

### 5న మర్రి కామయ్య వర్ధంతి



మర్రి కామయ్య వర్ధంతి నిర్వాహక కమిటీ సభ్యులు

**హుకుంపేట:** స్వాతంత్య్ర ఉద్యమ పోరాట యోధుడు మర్రి కామయ్య వర్ధంతిని ఈ నెల 5న కామయ్యపేటలో నిర్వహించనున్నట్టు సర్పంచ్ పాంగి బేసు చెప్పారు. ఈ సందర్భంగా కామయ్యపేటలోని గురువారం సమావేశం నిర్వహించారు. మర్రి కామయ్య వర్ధంతి నిర్వహణకు నూతన కమిటీ నియామకం జరిగింది. కమిటీ అధ్యక్షుడిగా పి.రామరావు, ఉపాధ్యక్షుడిగా కృష్ణమూర్తి, ప్రధాన కార్యదర్శిగా సత్తిబాబు, కార్యదర్శులుగా సోంబాబు, నాగేశ్వరరావు, కోశాధికారిగా కోటిబాబు, సహ కోశాధికారిగా శంకర్‌రావు, సభ్యులను ఎన్నుకున్నట్టు సర్పంచ్ బేసు తెలిపారు.

### వట్టిగెడ్డలో ఫ్యామిలీ డాక్టర్ శిబిరం



ఆరోగ్య పరీక్షలు చేస్తున్న వైద్యులు, సిబ్బంది

**రాజవొమ్మంగి:** మండలంలోని వట్టిగెడ్డ గ్రామంలో గురువారం నిర్వహించిన ఫ్యామిలీ డాక్టర్ వైద్య శిబిరంలో 65 మందికి సేవలందించినట్టు రాజవొమ్మంగి పీహెచ్‌సీ డాక్టర్ నాగార్జున తెలిపారు. గర్భిణులు, బాలింతలను పరీక్షించి ఆరోగ్య సూచనలు ఇచ్చారు. బీపీ, సుగర్ సమస్యలున్న వారికి పరీక్షలు చేసి అవసరమైన మందులు ఇచ్చారు. వేసవి జాగ్రత్తలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. హెచ్ఎస్ రమణ, హెల్త్ అసిస్టెంట్ నానిబాబు, ఏఎన్ఎం సన్యాసమ్మ, 104 డీఈఓ శ్రీనివాస్, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

### గురుకుల కళాశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

**వై.రామవరం:** మండలంలోని పి.యర్రగొండ గిరిజన సంక్షేమ బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్‌లో ప్రవేశానికి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ప్రిన్సిపాల్ శ్రీపాద రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీసీ గ్రూపులో-40 సీట్లు, బైపీసీలో-40 సీట్లు ఉన్నట్టు పేర్కొన్నారు. ఒక్కొక్క గ్రూపులో ఎస్సీకు-1, బీసీకు-1, ఓసీకు-1, ఏజన్సీ ఎంప్లాయిస్ కోటకు-1 సీటు వంతున కేటాయించినట్టు తెలిపారు. ఈ విద్యాసంవత్సరంలో పదో తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థినులు మాత్రమే దరఖాస్తులకు అర్హులని పేర్కొన్నారు. అర్హులైన విద్యార్థినులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుని, ప్రింటు తీసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలు కోసం 94908 76026, 95506 21603లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ రామకృష్ణ కోరారు.

### నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**వై.రామవరం:** విద్యుత్ లైన్లు మరమ్మతులు, ట్రీ కటింగు చేస్తున్న కారణంగా వై.రామవరం గ్రామం మినహా మండలంలోని మిగిలిన గ్రామాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్‌శాఖ డీఈఈ బి.దివాకర్ తెలియజేశారు. మండల దిగువ ప్రాంతంలోని 11 పంచాయతీల పరిధిలోని సుమారు 70 గ్రామాలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నామని వినియోగదారులు సహకరించాలని కోరారు.

### పింఛన్ల పంపిణీ



అప్పలరాజుపేటలో లేవలేని స్థితిలో ఉన్న వృద్ధురాలికి పింఛన్ ఇస్తున్న వెల్ఫేర్ అసిస్టెంట్

**రాజవొమ్మంగి:** మండలంలోని 1098 మంది నడవలేని స్థితిలో ఉన్న వయోవృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి సచివాలయ సిబ్బంది గురువారం పింఛన్లు పంపిణీ చేశారు. మండలంలోని మొత్తం 6521 పింఛన్ లబ్ధిదారులు ఉండగా, 5,428 మంది బ్యాంకు ఖాతాలకు సొమ్ము జమ అయిందన్నారు.కాగా గురువారం ఉదయం పింఛన్ల కోసం వృద్ధులు మండుటెండలో బ్యాంకుల వద్ద బారులు తీరి కనిపించారు. పింఛన్ సొమ్ము పొందేందుకు నానా అవస్థలు పడ్డారు.



# ప్రగతి పథంలో గోమంగి

ఊరు మారింది

- శివారు గ్రామాల్లోనూ రహదారుల నిర్మాణం
- దశాబ్దాల నాటి సమస్యలకు పరిష్కారం
- అభివృద్ధి, సంక్షేమంతో గిరిజనుల ఆనందం
- సీఎం జగన్ పాలనపై హర్షాతిరేకాలు



గోమంగిలో రైతు భరోసా కేంద్రం



గోమంగిలో పీహెచ్‌సీ



సరియాపల్లిలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు



గోమంగి గురుకుల బాలికల పాఠశాల

**పెదబయలు:** గత టీడీపీ ప్రభుత్వం హయాంలో ఎంతో వెనుకబడిన గిరిజన పల్లెలు నేడు జగనన్న ప్రభుత్వ పాలనలో ప్రగతి పరుగులు పెడుతున్నాయి. ప్రజా అవసరాలు గుర్తించి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అనేక అభివృద్ధి పనులు చేపట్టింది. గోమంగి పంచాయతీ మండలంలోని 23 గ్రామ పంచాయతీలకు కేంద్ర బిందువుగా ఉంది.అభివృద్ధి. సంక్షేమానికి దూరంగా ఉన్నామని 30 ఏళ్ల నుంచి గోమంగిని ప్రత్యేక మండల ఏర్పాటు చేయాలని ఈ ప్రాంతవాసులు పెద్ద ఎత్తున నిరసనలు తెలిపిన సంఘటనలు అనేకం ఉన్నాయి. అయితే గత టీడీపీ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని పూర్తిగా విస్మరించింది. అయితే జగనన్న ప్రభుత్వంలో గోమంగిని కేంద్రంగా మండలం, జిల్లా కేంద్రాలను అనుసంధానం చేస్తూ పెద్ద ఎత్తున రహదారులు నిర్మాణాలు జరిగాయి. గతంలో గోమంగి పంచాయతీ నుంచి పెదబయలు మండల కేంద్రానికి రావాలంటే 30 నుంచి 34 కిలోమీటర్లు ఓ పక్క ప్రయాణం చేస్తే గాని పనులు జరిగే పరిస్థితి ఉండేది.

**అభివృద్ధి బాటలో..గిరిజన పల్లెలు**

నేడు గోమంగి, గుల్లేలు పంచాయతీ గోమంగిలో గ్రామ సచివాలయం ఏర్పాటుతో ప్రభుత్వ పనులన్నీ గ్రామస్తులకు చేరవయ్యాయి. మండల కేంద్రానికి వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ప్రభుత్వం గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం ఏర్పాటు, నాడు-నేడు పథకంలో మినీ గురుకులం పాఠశాలతో సదుపాయాలు కల్పించారు. పంచాయతీ కేంద్రానికి రావడానికి రోడ్డు సదుపాయం లేక అవస్థలు పడే పరిస్థితుల నుంచి నేడు గోమంగి 17 గ్రామాలు, గుల్లేలు 14 గ్రామాల్లో అభివృద్ధి బాటలు పడ్డాయి. దశాబ్దాల నాటి సమస్యలు పరిష్కారమవడంతో గిరిజనులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమంత్రి జగనన్న పాలనలోనే తమ జీవితాలు, తమ ప్రాంతాలు బాగు పడడంతో ఆయన కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. జగనన్న ప్రభుత్వానికి మద్దతు తెలియజేస్తామని బాహాటంగా ప్రకటిస్తున్నారు.

**గోమంగి సచివాలయం పరిధిలో సంక్షేమ పథకాల లబ్ధి**

| పథకం | లబ్ధిదారులు | జమ అయిన సొమ్ము |
|---|---|---|
| అమ్మఒడి | 512 | రూ.1,77,51,000 |
| జగనన్న విద్యా దీవెన | 247 | రూ.25,65,918 |
| జగనన్న వసతిదీవెన | 61 | రూ.6,64,355/ |
| వైఎస్సార్ రైతు భరోసా | 727 | రూ.2,12,37,500 |
| పింఛన్లు | 514 | రూ.3,83,68,750 |
| సున్నా వడ్డీ రుణాలు | 385 | రూ.78,784 |
| వైఎస్సార్ చేయూత | 141 | రూ.41,81,250 |

- వివిధ పథకాల ద్వారా డీబీటీ ద్వారా 2,818 మంది లబ్ధిదారులకు రూ.8,79,05,040 కోట్ల డబ్బులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశారు. అలాగే నాన్ డీబీటీ ద్వారా రూ. 14.56 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరిగాయి.

**గోమంగిలో చేపట్టిన అభివృద్ధి పనులు:**

- అరడగూడెం జంక్షన్ నుంచి వన్నాడ వరకు తారురోడ్డు నిర్మాణం రూ.2.80 కోట్లు
- లాగభూషి గ్రామ సమీపం నుంచి గోమంగి వరకు రూ.2.60కోట్లతో 5 కిలోమీటర్ల తారురోడ్డు నిర్మాణం జరిగింది.
- అర్లాబు నుంచి కనుగొండ వరకు 3.30 కిలో మీటర్లు రూ.2.30 కోట్లతో తారురోడ్ల నిర్మాణం



అర్లాబు- కరుగొండ తారురోడ్డు

- గోమంగి నుంచి సావడి మామిడి వరకు రూ.1.10 కోట్లతో గ్రావెల్ రోడ్డు నిర్మించారు.
- గోమంగిలో రూ.40 లక్షలతో గ్రామ సచివాలయం భవనాన్ని నిర్మించారు.
- రూ.22 లక్షలతో రైతు భరోసా కేంద్రం
- రూ.65 లక్షలతో నాడు-నేడు ద్వారా మినీ గురుకులం పాఠశాలలో అభివృద్ధి పనులు
- సరియాపల్లి మావెలయ్మ గుడి నుంచి సరియాపల్లి చివరివీధి వరకు రూ.29.25 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణం
- మర్రిపుట్టు, జంగంపుట్టు, సెల్ టవర్ల సదుపాయం
- గోమంగి పంచాయతీలో తాగునీటి పనులకు రూ. 2.14 కోట్ల నిధులు మంజూరయ్యాయి.
- గుల్లేలు పంచాయతీలో రూ.1.15 కోట్లతో తాగునీటి పనులు



గోమంగి గ్రామానికి వెళ్లే రహదారి

### ఊహించని అభివృద్ధి



గోమంగి గ్రామ సచివాలయం పరిధిలో గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి జగనన్న ప్రభుత్వ పాలనలో జరిగింది. ప్రతీ కుటుంబానికి నవరత్నాల ద్వారా సంక్షేమ పథకాలతో పాటు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయి. తారురోడ్లు సదుపాయం కల్పించారు. ఈ రోడ్లతో మండలం . జిల్లా కేంద్రం పాడేరు పక్కా పంచాయతీలకు అనుసంధానం జరిగింది. దీంతో అన్ని గ్రామాలకు ప్రభుత్వ సేవలు, 108, 104, ఇంటింటా రేషన్ కార్యక్రమం గ్రామాలకు అందుతోంది. గత టీడీపీలో పింఛన్ కోసం ఎన్నో కష్టాలు పడ్డాం.

– పాంగి జెట్టో, సర్పంచ్, గోమంగి

### కష్టాలు తీరాయి



గతంలో ఏ ప్రభుత్వ సేవలు పొందాలన్న 30 కిలోమీటర్లు దూరంలో ఉన్న పెదబయలు మండల కేంద్రానికి వెళ్లాల్సి వచ్చేది. సీఎం జగనన్న సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చిన నాటి నుంచి అన్ని సేవలు వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పథకాలు అందుతున్నాయి. గతంలో సాంకేతిక సేవలు లేక అవస్థలు పడ్డాం. అత్యవసర సేవలు అందేవి కాదు.నేడు సెల్ టవర్ల నిర్మాణంతో ఆ సమస్య లేదు. గోమంగి ఆస్పత్రిలో గతంలో ఒక్కరే వైద్యులు ఉండగా, నేడు ఇద్దరు వైద్యులున్నారు. ఫ్యామిలీ డాక్టర్ ద్వారా గడప వద్దకే వైద్యసేవలందుతున్నాయి. గత పాలనలో కష్టాలు చూస్తే నేడు సంతోషంగా ఉన్నాం

– బొండా విజయ్‌కుమార్, రాయిమామిడి గ్రామం

### రవాణా వ్యవస్థ మెరుగు



గతంలో రోడ్డు సదుపాయం లేక అవస్థలు పడేవారం. ఇప్పుడు గోమంగి కేంద్రంగా తారు రోడ్డు నిర్మాణంతో పెదబయలు, పాడేరు వెళ్లడానికి అర గంటలో చేరుకోగలుగుతున్నామంటే ఈ ప్రభుత్వంతో తారురోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యతనిచ్చారు. శివారు గ్రామాల్లోను రహదారుల నిర్మాణంతో రవాణా సౌకర్యం మెరుగుపడింది. సెల్ సేవలు అందుబాటులో రావడంతో విద్యార్థులు, ఉద్యోగులు, ప్రజలు సంతోషంగా ఉన్నాం.

– కుంబిడి బొంజుబాబు, కుమ్మరివిధి గ్రామం

# జగనన్నతోనే గిరిజన సంక్షేమాభివృద్ధి



చావడికోటలో ప్రచారం నిర్వహిస్తున్న పార్టీ శ్రేణులు



సింధిపుట్టులో ప్రచారం చేస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు, నేతలు



భీరం గ్రామంలో ప్రచారంలో జెడ్పీటీసీ వెంకటలక్ష్మి, పాడేరు పార్టీ పరిశీలకురాలు పీలా వెంకటలక్ష్మి



సలమరంగిలో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు



తాజంగి వారపు సంతలో ప్రచారం చేస్తున్న నాయకులు



మద్దిగరువులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



ఏజీ కొడేరులో ప్రచారం చేస్తున్న నాయకులు



ములకనపల్లిలో మాట్లాడుతున్న నాయకులు



మత్స్యపురంలో గ్రామస్తులతో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు కొండబాబు, నాయకులు



వంతాడపల్లిలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ రత్నకుమారి, నేతలు



మోహనాపురంలో ప్రచారం చేస్తున్న పార్టీ శ్రేణులు

**జి.మాడుగుల/పాడేరు రూరల్(హుకుంపేట)/చింతపల్లిరూరల్:** గిరిజన పక్షపాతి, సంక్షేమ సారథి జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని, రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకే ఓట్లు వేయాలని వైఎస్సార్‌సీపీ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షురాలు, జెడ్పీటీసీ డాక్టర్ మత్స్యరాస వెంకటలక్ష్మి, పాడేరు నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ పరిశీలకురాలు పీలా వెంకటలక్ష్మి తెలిపారు. మండలంలో సంగులోయ, తాడివీధి, అనర్భ, వనెల్బ, భీరం సుర్మతి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజులను గెలిపించాలని గ్రామస్తులను కోరారు. మండల పార్టీ అధ్యక్షుడు సుర్మని మత్స్యకొండంనాయుడు, ఉపాధ్యక్షురాలు నీలమ్మ, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు నాగూరుబాబు, జెసీఎస్ కన్వీనర్ కళ్యాణం, మత్స్యరాజు, పండున్న, ఎగ్జిక్యూటివ్ మెంబర్ అంద్రయ్య తదితరులు పాల్గొన్నారు. మండలంలోని భీరం పంచాయతీ వనెల్బ, బొడ్డాపుట్టు, వి కోడాపల్లి, సలమరంగి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ఎస్.రామకృష్ణ, పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి, ఎంపీటీసీ గబ్బాడి సన్యాసిదొర, ఎంపీటీసీ సభ్యులు మత్స్యరాస విజయకుమారి, చిన్నారావు, సర్పంచ్‌లు ఐసరం హనుమంతరావు, కిముడు రాంబాబు, సీదరి కొండబాబు, గంగరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. పాడేరు మండలంలోని వంతాడపల్లిలో జరిగిన ఎన్నికల ప్రచారంలో ఎంపీపీ సోనారి రత్నకుమారి, నేతలు తదితరులు పాల్గొన్నారు.చింతపల్లి మండలంలోని లంబసింగి, తాజంగిలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఏపీ రాష్ట్ర ట్రైకార్ డైరెక్టర్ సుర్ల లోవరాజు, కిటుముల, తాజంగి సర్పంచ్‌లు రమణమ్మ, మహేశ్వరి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం**

**ముంచంగిపుట్టు/హుకుంపేట/పెదబయలు:** ముంచంగిపుట్టు మండలంలోని జర్జుల పంచాయతీలో నిర్వహించిన ప్రచారంలో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు మాట్లడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం విశేష కృషి చేసిన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలన్నారు. వైఎస్సార్‌సీపీకి మద్దతు తెలిపి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకుందామని పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగంను భారీ మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ జగబంధు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రమేష్, జేసీఎస్ మండల కన్వీనర్ కొండలరావు, ఏఎంసీ మాజీ డైరెక్టర్ రాందాసు, సర్పంచులు బాబురావు, నీలకంఠం, ఎంపీటీసీ సభ్యులు సుబ్బలక్ష్మి, గణపతి, నాయకులు తదితరులు పాల్గొన్నారు. హుకుంపేట మండలంలోని మత్యపురం పంచాయతీ రాళ్లమత్యపురం, ఊటగెడ్డ, బూరుగులు, దుంబ్రిగుడ ,సెంబి కొత్తవలస, బంగారుమెట్ట, పెదబూరుగులు, కంబిడిపుట్టు గ్రామాల్లో మండల పార్టీ అధ్యక్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మెన్ కొండలరావు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు చిన్నబ్బి, నాయకులు పాల్గొన్నారు.పెదబయలు మండలంలోని మద్దిగరువులో మండల పార్టీ ఉపాధ్యక్షుడు పాంగి సింహాచలం, రాష్ట్ర అగ్రో డైరెక్టర్ వనల్బ సన్యాసి. మాజీ జెడ్పిటిసీలు జర్సింగి గంగాభవాని ,కొంటా సూర్యనారాయణ, నాయకులు పాల్గొన్నారు.

**గడప గడపకు సంక్షేమ పథకాలు**

**గంగవరం/చింతూరు/మారేడుమిల్లి/వీఆర్ పురం:** గంగవరం మండలంలోని మోహనాపురం, లక్ష్మీపురం, చీడిపాలెం, ఎండపల్లి తదితర గ్రామాల్లో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు బేబీరత్నం తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పారదర్శకంగా గడప గడపకు సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అందించారన్నారు. జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకొని మరింత సంక్షేమ, అభివృద్ధి పొందుదామని వారు పిలుపునిచ్చారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేసి అరకు ఎంపీ అభ్యర్థి డాక్టర్ తనూజారాణి, రంపచోడవరం ఎమ్మెల్యే అభ్యర్థి నాగులపల్లి ధనలక్ష్మిని గెలిపించాలని గ్రామస్తులను కోరారు. ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

చింతూరు మండలంలోని ముకునూరు, రామన్నపాలెం, ఏజీకొడేరు, కల్లేరులో పార్టీ మండల కన్వీనర్ యగుమంటి రామలింగారెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ కోట్ల కృష్ణ, మైనార్టీ సెల్ మండల కన్వీనర్ ఎండీ జిక్రియా తదితరులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మారేడుమిల్లి మండలంలోని పుల్లంగి. చట్లవాడ, చావిడికోట గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీబాబు, పార్టీ మండల కన్వీనర్ సత్తి సత్యనారాయణ రెడ్డి, కో–ఆప్షన్ సభ్యుడు గురుకు ధర్మరాజు, మండల కార్యదర్శి గంగరాజు, ఏఎంసీ డైరెక్టర్ దూడ స్మిత్, వైస్ సర్పంచ్ వీరబాబు, మండల ఇన్‌చార్జి ప్రేమ్, లింగారెడ్డి, సురేష్, బన్ను తదితరులు పాల్గొన్నారు. వీఆర్ పురం మండలంలోని ములకనపల్లి, కుందులూరు, పెదమట్టపల్లి గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో జేసీఎస్ మండల ఇన్‌చార్జి బొడ్డు సత్యనారాయణ, సర్పంచ్ పిట్టా రామారావు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు చిక్కాల బాలు, నాయకులు గంగులు, మురళీ పాల్గొన్నారు.

## తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు




సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కిరణ్‌కుమార్, వేదికపై ఎంపీపీ సీతమ్మ

**ముంచంగిపుట్టు:** వేసవిని దృష్ట్యా గ్రామాల్లో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ అరిసెల సీతమ్మ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యలయ సమావేశ మందిరంలో సర్వసభ్య సమావేశం ఎన్నికల కోడ్ అమలులో ఉండడంతో నిబంధనల ప్రకారం గురువారం ఎంపీడీవో కిరణ్‌కుమార్ నిర్వహించారు. ఎంపీపీ సీతమ్మ, ఎంపీటీసీ సభ్యులు హాజరై సంతకాలు చేశారు. ఎటువంటి అభివృద్ధి పనులకు సంబంధించి చర్యలు జరపలేదు. కేవలంలో వేసవి కాలంలో దృష్ట్య తాగునీటి సమస్యలు ఉన్న గ్రామాలను గుర్తించి, పంచాయతీ కార్యదర్శుల చేత నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని సభ్యులు కోరారు. తాగునీటి సమస్యలు పరిష్కరిస్తామని సభ్యులకు తెలియజేశారు. ఎంపీటీసీ సభ్యులు మల్లికార్జున్, సుబ్బలక్ష్మి, కొండమ్మ, విజయలక్ష్మి, సోయిత, గణపతి పాల్గొన్నారు.

## సిరులతల్లికి పంచామృతాభిషేకం



కనకమహాలక్ష్మి

**డాబాగార్డెన్స్:** బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి అమ్మవారి దేవస్థానంలో గురువారం త్రికాల పంచామృతాభిషేకం జరిపారు. ఈ సేవలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.1,000 పూజా రుసుం చెల్లించి పాల్గొనవచ్చు. ఈ ప్రత్యేక పూజను పరోక్ష పద్ధతిలో చేసుకునే ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు బ్రాంచ్, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 0806081లో చెల్లించవచ్చు. ఆలయ ఈవో పి. శ్రీనివాసులరెడ్డి, ఏఈవోలు కె. తిరుమలేశ్వరరావు, వెంపలి రాంబాబు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## బిత్తిరి ప్రభాకర్ మృతికి సంతాపం

**గంగవరం:** దైవ సన్నిధి మినిస్ట్రీస్ వ్యవస్థాపకులు బిత్తిరి ప్రభాకర్ (65)గురువారం మృతి చెందారు. ఆయన మృతికి గంగవరం మండల పాస్టర్ ఫిలోషిప్ సభ్యులు, ప్రజాప్రతినిధుల సంతాపం తెలిపారు.

## గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న సీపీఎం నేతలు

**ముంచంగిపుట్టు/జి.మాడుగుల:** ముంచంగిపుట్టు మండలంలో సీపీఎం నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. జి.మాడుగుల మండలంలో మద్దిగరువులో టీడీపీ, బీజేపీ తదితర పార్టీల నాయకులు ఎన్నికల ప్రచారం చేశారు.

## ట్యాంకర్ ద్వారా తాగునీటి సరఫరా



ట్యాంకర్ ద్వారా నీటిని అందిస్తున్న దృశ్యం

**ఎటపాక:** విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతుకు గురికావడంతో ఎటపాక ఎస్సీ కాలనీలో తాగునీటి ఇబ్బందులు తలెత్తాయి. సమస్యను స్థానికులు అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పంచాయతీ కార్యదర్శి పద్మావతి స్పందించి ట్యాంకర్‌ను ఏర్పాటుచేశారు. ఇంటింటికీ నీటిని సరఫరా చేశారు. సమస్యలపై వెంటనే స్పందించిన సచివాలయ సిబ్బందికి స్థానికులు ధన్యవాదాలు తెలిపారు.